## శ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రూ. 10,1101 విరాళాలు అందించిన డాక్టర్ మహేష్ బాబు



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొత్తగా నిర్మాణంలో ఉన్న శ్రీ జగజ్జనని జగదంబ మాత శ్రీ సద్గురు సంత సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులకు పట్టణంలోని లలిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాని డాక్టర్ శ్రీ రాథోడ్ మహేష్ బాబు రూ, 101101 ఒక లక్ష ఒక వెయ్యి ఒక వంద ఒకటి తన వంతుగా గుడి నిర్మాణం కొరకు విరాళంగా గుడి కమిటీ రాథోడ్ తుకారం సమక్షంలో అందజేశారు. కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపి మాతా జగదంబ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో గుడి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 26వ వార్డు డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులకుపట్టల పంపిణి



నిర్మల్ జిల్లా స్టాప్ రిపోర్టర్ (వాయిస్ టుడే )ఆగస్టు 25: నిర్మల్ పట్టణ కేంద్రంలోని మహాలక్ష్మి వాడలొ నిర్మించిన డబల్ బెడ్ రూములు శుక్రవారం రోజున గృహ,న్యాయ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి అధ్వర్యంలోలలో 26వ వార్డులో అర్హులైన డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులకు ఆకుల లక్షినర్స మరియు అకుల రామ కృష్ణ ఆధ్వర్యంలో పట్టల పంపిణి చేయడం జరిగింది.

## బడుగు బలహీనవర్గాల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపుతున్నారు

**ఒకే రోజు 300 మందికి లబ్ధి రూ. 3 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్**



నిజామాబాద్ రూరల్ : నేడు భారతి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు సంబంధించిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన బీసీ బందు చెక్కులు పంపిణీ చేసిన 300 మందికి లబ్ధి రూ. 3 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు. మరియు జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ గారు సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ..లి బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోంది అని అన్నారు. కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. బడుగుల ప్రభుత్వం అర్హులందరికీ బీసీ బంధు బీసీ బంధు పథకంతో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారు. మన నియోజకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న నిరుపేదలను గుర్తించి నా దృష్టికి తీసుకురావాలని సూచించారు, నిజాంబాద్ రూరల్ నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటతడి పెట్టకూడదు, అందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా చర్యలు తీసుకుంటున్న రాబోయే రోజుల్లో ఇంకా చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని సూచించారు, స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు కూడా మీరు కూడా సేవాభావంతో, నిరుపేదలను ఆదుకోవాలి మీకు చేతనైన సాయం మీరు చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు.

ఇది ఆరంభం మాత్రమేనని, నిరంతర ప్రక్రియగా చేపడతామన్నారు. దశల వారీగా అర్హులైన వారందరికీ అందిస్తాం. కుల వృత్తులు బలోపేతం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచన చేసి కుల వృత్తిపైన ఆధారపడిన వారందరికీప్రోత్సాహకంగా స్వయం ఉపాధి పొందేలా సీఎం కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయల బీసీ బంధు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ తన కాళ్లపై తాను నిలవడానికి ఈ లక్ష రూపాయల తోటి మీయొక్క కులవృత్తి యొక్క సామాగ్రిని తీసుకొని మీ కాళ్ళ మీద మీరు నిలబడాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు అని అన్నారు. అనంతరం ఆయన ఈనెల 29వ రోజున నిజామాబాద్ జిల్లా లో భూమారెడ్డి ఫంక్షన్ హాల్ లో లోకల్ యూత్ మెగా జాబ్ మేళా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితమ్మ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు, ఈ వేదికగా నిజాంబాద్ జిల్లాలో ఉన్న యువకులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ గారు, ఉమ్మడి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ , ఏడు మండలాలకు చెందిన స్థానిక ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా బీసీ కుల వృత్తుల లబ్ధిదారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో తెలంగాణ అభివృద్ధి : పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 25(వాయిస్ టుడే) సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలుస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో గూలాబీ గూటిలో చేరగా, ఎమ్మెల్యే దాసరి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను నంబర్ వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతిపక్ష పార్టీల నుంచి పద్ద ఎత్తున గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ మూడోసారి గులాబీ జెండా ఎగరడ ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో చుక్క చంద్రయ్య, లింగయ్య, కొత్తూరి రాజయ్య, కల్వల ఓదెలు, కొత్తూరి శ్రీనివాస్, జంగం శ్రీనివాస్, కల్వల స్వామి, ముదురు కోళ్ల గణ ష్, కల్వల మురళి, గౌరవెల్లి రామారావు, గాట్ల కృష్ణ, శంకర్, ఆవుల కిషన్, రాజు, ఆర్కుటి పోచాలు, ఎనగందుల కనకయ్య, చొప్పరి లక్ష్మయ్య, గట్టయ్య, సదయ్య, సత్యపాల్, కల్వల అరవింద్, ఎల్లయ్య, తిరుపతి, రాము, మల్లయ్య, చంద్రయ్య, అక్షిత్, చుక్క రమేష్‌లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, ఏఎంసీ ఛైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, మాజీ ఎంపీపీ పాల రామారావు, వైస్ ఛైర్మెన్ అన్నేడి మహిపాల్ రెడ్డి, సర్పంచ్ ఎరుకొండ రమేష్, ఎంపీటీ-సీ సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూమయ్య, చుక్క రాజమౌళి, మొండయ్య, నారాయణ, తిరుపతి, రాజేశం, శ్రావణ్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్మూర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకున్న నిజామబాద్ జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు గోర్త రాజేందర్

ఆర్మూర్(వర్గల్): నిజామాబాద్ హైదరాబాదులోని గాంధీభవన్‌లో ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకున్న నిజామబాద్ జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు గోర్త రాజేందర్ (అర్గుల్). ఈ సందర్భంగా మాట్లాడుతూ రేపు చేవెళ్లలో జరిగే ప్రజా గర్జన సభలో AICC అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ , మహేష్ కుమార్ గౌడ్ , %ూజజ% కోశాధికారి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మరియు మాజీ ప్రభుత్వ విప్ అనిల్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలియజేశారు. తనకు టికెట్ ఇస్తే ఆర్మూర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేస్తామని తెలియజేశారు.

## రెండు లారీలు ఢీకొని ఎగసిన మంటలు

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 25(వాయిస్ టుడే) రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్న ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. ఇవ్వాల శుక్రవారం రాత్రి సుల్తానాబాద్ వైపు వస్తున్న బియ్యం లారీని వెనుక నుండి టైల్స్ లారీ ఢీ కొట్టింది. లారీలు ఢీకొనగానే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. హర్యానాకు చెందిన లారీ డ్రైవర్ ఫరియాజ్ మంటల్లో చిక్కుకొని సజీవ దహనమయ్యాడు లారీలో ఉన్న క్లీనర్ బయటకు దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటన స్థలానికి సుల్తానాబాద్ సిఐ జగదీష్ చేరుకొని అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.



# ఆర్మూర్ నియోజక వర్గ ప్రజలకు పాదాభి వందనాలు: ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్: తనకు అఖండ స్వాగతం పలికిన నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభి వందనం చేస్తున్నట్లు ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు వ్యక్తులు కాదు మహాశక్తులని ఆయన అభివ ర్ణించారు. గులాబీ జెండా ప్రజల గుండె చప్పుడు, తెలంగాణ ఆత్మగౌరవ పతాక అని ఆయన పేర్కొన్నారు. 2014లో అక్షర తృతీయ రోజు కేసీఆర్ పార్టీ తొలి టికెట్ నాకిచ్చి దీవించగా నన్ను 15వేల ఓట్లతో గెలిపించారు. 2018లో నన్ను రెండోసారి 30వేల మెజారిటీతో గెలిపించారు. ఇప్పుడు శ్రావణ శు క్రవారం రోజు వరలక్ష్మి మాత ఆశీస్సులతో మూడోసారి మీ ముందుకొచ్చా. ఈ సారి లక్ష మెజారిటీతో గెలిపించాలి అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే వన్నె తెస్తున్న కీర్తి కిరీటాలన్నారు. కేసీఆర్ ఉద్యమ నేతగా తెలంగాణ రాష్ట్రం సాధించిన యోధుడని, పాలకుడిగా తెలంగాణ ను అగ్రగామిగా నిలిపిన అభివృద్ధి ప్రధాత అని జీవన్ రెడ్డి కొనియాడారు. తాను కనీవినీ ఎరుగని అభివృద్ధి పథకాలతో ఆర్మూర్ రూపురేఖలే మార్చానన్నారు. ప్రజల దీవెనలతో మళ్లీ గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానన్న ధీమాను ఆయన వ్యక్తం చేశారు. మరోమారు కార్యకర్తలు, నాయకులు ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అర్మూర్ నియోజక వర్గమంతా ఒక్కటై తనను దీవించాలని అర్థించారు. తనకు హ్యాట్రిక్ విజయం చేకూర్చి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టాలని నియోజకవర్గ ప్రజలకు మరోమారు వినమ్రంగా పాదాభివందనం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే హోదాలో జీవితాంతం ప్రజల కోసం జీతగాడిలా పనిచేస్తానని జీవన్ రెడ్డి వ్యాఖ్యా నించారు.

# గద్దర్ అన్న సంస్మరణ సభ



చేవెళ్ల...ఆగస్టు (వాయిస్ టుడే) గద్దర్ అన్న సంస్మరణ సభ శంకర్ పల్లి మండల కేంద్రములోని మోయిన్ ఫంక్షన్ హాల్లో మండల మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా. గద్దర్ కూతురు Dr. వెన్నెల , ప్రొఫెసర్ కాశీం,కవి గాయకుడు జయరాజ్ ,మరియు MV ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ వెంకట్ రెడ్డి , యాదగిరి హాజరు అయ్యారు. ఈ సందరబాన్ని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వెన్నెల, కవి గాయకుడు జయరాజ్, ప్రొఫెసర్ కాసిం, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అఖిల భారత సాంస్కృతిక విప్లవ కళాకారుడు గద్దర్ తన మాటతో పాటతో మరియు ఆటతో సమాజంలోని దళిత బహుజన పీడిత వర్గాల్లో చైతన్యం నింపి భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల బానిస బతుకుల విముక్తి కోసం అహర్నిశలు పోరాడారు.జల్ జంగిల్ జమీన్ నినాదంతో అనే నినాదాన్ని ఎత్తుకొని తన జీవితంలో 50 ఏళ్లు కుటుంబానికి దూరంగా ఉండి పేద వర్గాల కోసం పోరాటం చేసారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తన జానపద గీతాలతో పసి కూన మొదలుకొని పండు ముసలి వరకు ప్రజా ఉద్యమాల్లో పాల్గొనేలా చైతన్యం తీసుకవచ్చారు.గద్దర్ సమాజం కోసమే సమాజంలోని సమస్యల కోసమే జీవించినటువంటి గొప్ప త్యాగదనుడని అలాగే భారత రాజ్యాంగమే భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిందని, దాన్ని పరిరక్షించుకోవాల్సినటువంటి ఆవశ్యకత మనందరి పైన ఉందన్నారు. దానిని మించిన మరో గ్రంథం లేదని భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు కూడా చదువుకొని దాని అనుసరిస్తే ఈ దేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది అని చెప్పి, సేవ్ డెమోక్రసీ,సేవ్ కాన్స్టిట్యూషన్,సేవ్ ఇండియా నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ శంకర్,సీనియర్ ఉపాధ్యక్షులు,బాలకిషన్, బాలయ్య, మల్లెపూల శంకరయ్య, ఉపాధ్యాయులు రాములు, మర్పపల్లీ అశోక్, పెంటయ్య,మల్లేష్, ఆశీర్వాదం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటయ్య, సభ్యులు ఎర్రోళ్ల రామచందర్, పెంటయ్య, నగేష్, లక్ష్మణ్, రమేష్,శ్రీనివాస్,ఆనంద్ నర్సింలు, మరియు రాజకీయ నాయకులు గోపాల్ రెడ్డి, పాపారావు,గోపాల్ యాదగిరి,గద్దర్ అన్న అభిమానులు, కళాకారులు,ప్రజా సంఘాల నాయకులు,మరియు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.